# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

NFTE

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


సర్క్యులర్ నెం.16/2022 తేది.12-01-2023

## నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ మరియు 69వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో...

**డియర్ కామ్రేడ్స్,**

బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జి తొందరలో ఇస్తామని ప్రభుత్వము మరియు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ రెండు సం॥ల నుండి ఊరిస్తున్నది. మార్కెట్‌లో 5జి ప్రవేశించినది. అయినా బి.ఎస్.ఎన్.ఎల్.పై ప్రభుత్వ విధానము ఎవ్వరికి బోదపడుట లేదు. మన సర్వీసుల కన్న మన ఆస్తులపై ప్రేమ యున్నట్టు ఈ మధ్య గమనిస్తున్నాము. బి.ఎస్.ఎన్.ఎల్.లో ఆరితేరిన అధికారులు, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లున్నారు. వారిని ఎలా ఉపయోగించాలనే ఆలోచన రాకపోవటము విచారకరము. కానీ ఈ మధ్య అటెండెన్స్‌పై అందరు దృష్టి కేంద్రీకరించి క్రింది స్థాయి ఉద్యోగులను సక్రమంగా చేస్తున్న పనిని చేయనీయకుండా విపరీత పరిస్థితులు కల్పించుట విచారకరము. అటెండెన్స్‌పై చిటికలో స్పందిస్తున్న మేనేజ్‌మెంట్ మిగిలియున్న ఉద్యోగుల సమస్యలపై స్పందించుట లేదు. ఏ పై అధికారిని కలిసి మాట్లాడుదామన్నా ఎప్పుడూ మీటింగ్‌లు అంటున్నారు. వాస్తవంగా అవి నిజమా? అని అనుమానము వస్తుంది. 01-01-2017 నుండి రావలసిన 3వ వేజ్ రివిజన్ పై తేది. 02-12-2022 తర్వాత చర్చలు లేవు అభివృద్ధి లేదు. కారణాలు ఏమైనా కావచ్చు, న్యాయంగా రావలసిన వేజ్ రివిజన్ చేయకుండా కాలయాపన చేయుట బాధాకరము. కొందరు ఉద్యోగులు స్టాగ్నేషన్‌తో కొట్టుమిట్టాడుతున్నారు. అయినా మేనేజ్‌మెంట్ స్పందించక పోవుడ భాదాకరం, ఇక ప్రమోషన్ల పరీక్షలు చుక్క తెగినట్లుగా జరుపుచున్నారు. తేది. 01-10-2000 తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన వారి సూపర్ అనివేషన్ బెనిఫిట్లపై అభివృద్ధి లేదు. కావున మనకు బి.ఎస్.ఎన్.ఎల్. అభివృద్ధి ఎంత ముఖ్యమో మనకున్న సమస్యలు కూడా దాని కన్న తక్కువ కాదని బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజమెంట్ గుర్తించాలని తెలియచేస్తున్నాము.

(1) **బి.ఎస్.ఎన్.ఎల్. మరియు యూనియన్ బ్యాంక్ మధ్య ఎం.ఒ.యు. తేది. 29-12-2022న జరిగింది. ఈ అగ్రిమెంట్ ప్రకారం తేది. 30-11-2023 వరకు బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులు లోన్స్ బ్యాంక్ నుండి పొందవచ్చును. కానీ కెనరా బ్యాంక్ వారు మాత్రము బి.ఎస్.ఎన్.ఎల్. తో ఒప్పందము చేసుకోవటానికి సుముఖంగా లేరని తెలిసింది.**

(2) **2023 సం॥నికి యూనియన్ క్యాలెండర్లు (చిన్నవి, పెద్దవి) ప్రింట్ చేసి తేది. 29-12-2022 న జిల్లాలకు ఆర్.టి.సి.లోని కార్గో ద్వారా పంపించడం జరిగింది. క్యాలెండర్లు తయారు చేయుట మరియు వాటిని పంపించడములో కా॥ టి. దుర్గారావు డి.ఎస్. ఎ.సి.ఎస్.(ఖమ్మం) గారు సర్కిల్ యూనియన్‌కు సహాయపడినారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది. వాటిలో లోటు పాటులు జరిగినవి. దానికి సర్కిల్ యూనియన్ గా నేను భాద్యత వహిస్తున్నాను, క్షమించాలి.**

(3) మన రాష్ట్రం బి.ఎస్.ఎన్.ఎల్.కు రెవెన్యూ సమకూర్చడంలో దేశంలో అగ్రగామిగా నిలిచింది. దానికి శ్రీ కె.వి.ఎన్. రావు సి. జి.ఎం.గా పనిచేసిన రోజులు మరువరానివి. వారు సి.జి.ఎం.గా పనిచేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుంచారు. వారికి ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్ ధన్యవాదములు మరియు శుభాభివందనములు తెలియచేస్తుంది. ఇప్పుడు వారి స్థానములో శ్రీ చాగంటి శ్రీనివాస్ గారు సి.జి.ఎం.గా తేది. 26-12-2022 న జాయిన్ అయ్యారు. అదే విధంగా శ్రీ మహేందర్ రౌవత్ గారు జి.ఎం. (హెచ్.ఆర్) గా తేది. 07-12-2022 న జాయిన్ అయినారు. వరంగల్ బి.ఎ.కు శ్రీ చంద్రమౌళి గారిని, నల్గొండ బి.ఎ.కు శ్రీ పి. వెంకటేశం గారిని, సంగారెడ్డి బి.ఎ.కు, బి.ఆర్. రాజేశ్వరి గారిని కార్పొరేట్ ఆఫీసుకు తేది. 28-12-2022 న బి.ఎ. హెడ్‌లు గా నియమించినది క్రొత్తగా చేరిన అధికారులకు స్వాగతం పలుకుతు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుంచాలని కోరుచున్నాము. బి.ఎస్.ఎన్.ఎల్. అభివృద్ధిలోనికి తేవటానికి ఎన్.ఎఫ్.టి.ఇ. ఎప్పుడు ముందు వరుసలో యుంటామని తెలియజేస్తున్నాను.

(4) జనవరి 2023 నుండి 5.4% ఐ.డి.ఎ. పెరిగింది మొత్తం 195.8+5.4-201.2% తేది. 01-01-2023 నుండి వస్తుంది. దీనిపై డి.పి.ఇ. ఆర్డర్లు ఇచ్చినది, మొదట 5.3% ఐ.డి.ఎ. గా లెక్క కట్టారు. కాని 0.5% పెరిగితే 1% గా చేయాలని చాలా రోజుల క్రితం శ్రీ సువరం సుధాకర్ రెడ్డి, ఎం.పి. గారితో డి.పి.ఇ.కి లెటర్ వ్రాయించటం జరిగింది. కానీ డి.పి.ఇ. మాత్రము ముందుగా 0.6% పెరిగితేనే 1% గా గుర్తిస్తామని చెప్పారు. ఎం.పి. గారి లెటర్ పరిశీలించిన చాలా సంవత్సరాల తర్వాత 0.5% పెరిగితే 1% గా గుర్తించి 5.3%ని 5.4%గా మార్పుచేస్తూ తేది. 04-01-2023న డి.పి.ఇ. ఆర్డర్ విడుదల చేసింది, గుర్తించాలి.

(5) 2022 సం॥నికి గాను ఐ.పి.ఆర్. (ఇన్‌మూవబుల్ ప్రాపర్టీ రిపోర్టు)ను తేది. 31-01-2023లోగా బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులు అందరు ఇవ్వాలని, తేది. 02-01-2023న కార్పొరేట్ ఆఫీస్ తెలియజేసింది. ఇది చాలా ముఖ్యంగా గుర్తించాలి. ఒక్కొక్క సారి ఇది ఇవ్వని వారికి విజిలెన్స్ క్లియరెన్స్ ఇవ్వరు. కావున ప్రమోషన్‌లు ఆగే పరిస్థితి ఉంటుంది. ఐ.పి.ఆర్.లు ఇ.ఆర్.పి./ఇ.ఎస్.ఎస్. ద్వారా కూడా ఇవ్వటానికి వీలుంది. (www.erp.bsnl.co.in)

(6) జె.ఇ. పరీక్షల ఫలితాలు తొందరలో రాగలవని తెలిసింది. కొన్ని ప్రశ్నలు అవుటాఫ్ సిలబస్ ప్రకారము పరీక్ష పేపర్లలో వున్నవని మేనేజ్‌మెంట్‌కు తెలియజేయగా దానిపై ఒక కమిటీ వేశారని, కమిటీ రిపోర్టు రాగానే ఫలితాలు రాగలవని తెలుస్తున్నది వేచిచూడాలి. కానీ దీనిని చిలుకులు పలుకులుగా వాట్స్‌ప్‌లో వ్రాయవద్దని మనవి.

(7) కా॥ ఒ.పి. గుప్తా గారి 11వ వర్ధంతి తేది. 06-01-2023న జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారందరికీ సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.